క్లుప్తంగా

6న నీలమ్మతల్లి ఆవేటి వారం


నీలమ్మతల్లి

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పెద్దబరాటం వీధిలో వెలసిన నీలమ్మతల్లి అమ్మవారి ఆవేటి వారం ఈ నెల 6న జరుగుతుందని ఆలయ ధర్మకర్త బరాటం సాయిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి మూలవిరాట్‌కు పాలాభిషేకాలు, ముర్రాట్ల సమర్పణ ఉంటుందని, భక్తులంతా పాల్గొనాలని కోరారు.

ఎస్‌ఎంపురంలో గడపగడపకు మన ప్రభుత్వం నేడు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం ఆరు గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఎస్‌ఎంపురం నాయకులు, గ్రామ వలంటీర్లతో ఎంపీపీ మొదలవలస చిరంజీవి ఆదివారం సమావేశమై కార్యక్రమం విజయవంతంపై సమీక్ష నిర్వహించారు.

విత్తన శుద్ధి కీలకం


విత్తన శుద్ధి చేస్తున్న రైతులు

ఎచ్చెర్ల క్యాంపస్: వ్యవసాయంలో విత్తన శుద్ధి కీలకమని వ్యవసాయ సహాయకులు జగన్ అన్నారు. తంగివానిపేటలో విత్తన శుద్ధిపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో బీజామృతంతో విత్తన శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. దీనివల్ల మొలక శాతం పెరిగి మొక్క బలంగా పుడుతుందని, తెగులు నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీపై విత్తనాల పంపిణీ


రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని ఎందువ రైతు భరోసా కేంద్రం వద్ద ఆదివారం రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీల, వైఎస్సార్ సీపీ నాయకుడు వాన వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన రైతులందరికీ రైతుభరోసా పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కింజరాపు మల్లేశ్వరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ యుగంధరావు పాల్గొన్నారు.

కుర్చీల వితరణ


కుర్చీలను అందిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలల సంక్షేమ సమితి కోరిక మేరకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఆదివారం 10 కుర్చీలను విరాళంగా అందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు నిక్కు అప్పన్న, కె.సత్యనారాయణ, ప్రకాష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస్‌తో చిన్నారుల్లో నైపుణ్యం


బోరవానిపేటలో పాల్గొన్న చిన్నారులు, సత్యసాయి భక్తులు

గార: బాలవికాస్ కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో నైపుణ్యతతో పాటు విద్య, ధర్మం, శాంతి, ప్రేమ వంటివి కలుగుతాయని బాలవికాస్ మాస్టర్లు సురేష్, అమ్మాయమ్మ, లలితమ్మ అన్నారు. ఆదివారం సత్యసాయి భజన మండళ్ల ఆధ్వర్యంలో బోరవానిపేట, గోరువానిపేట, గార, సతివాడ, కొర్ని, తూలుగులో బాలవికాస్ శిక్షణా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మాస్టర్లు మాట్లాడుతూ విద్యతో పాటు విలువలు, సంస్కారం, ఆధ్యాత్మిక సేవ, పెద్దలను గౌరవించడం వంటివి నేర్పుతున్నామని చెప్పారు.

గురుపౌర్ణమి వేడుకలకు సిద్ధం

- బాబా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- నేడు పలుచోట్ల అన్నదానం


ముస్తాబైన అదపాకలోని షిర్డీసాయిబాబా ఆలయం

లావేరు/శ్రీకాకుళం కల్చరల్: గురుపౌర్ణమి సందర్భంగా షిర్డీసాయి, సత్యసాయిబాబా ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. సోమవారం బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. లావేరు మండలంలోని అదపాక, లావేరు, బెజ్జిపురం, వెంకటాపురం, గుమడాం, కేశవరాయునిపాలెం, పాతకుంకాం, తామాడ, మురపాక, ఆరంగిపేట, అప్పాపురం, గురుగుబిల్లి తదితర గ్రామాల్లో బాబా ఆలయాలను రంగులు వేసి ముస్తాబు చేశారు. ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని సాయిసేవకులు, బాబా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నగర పరిధిలో..

గురుపౌర్ణమి సందర్భంగా గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ లలితా మహా త్రిపుర సుందరీ దేవీ పీఠంలో చామర్తి సత్య శ్రీధరాచార్య స్వామిని, డాక్టర్ చామర్తి బాల భాస్కరన్ స్థపతి స్వామిని వ్యాస పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖరశర్మ తెలిపారు. మొండేటివీధి షిరిడీ సాయి మందిరంలో బాబాకు మూడు రకాల హారతులు, సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు షిరిడీసాయి సేవా సంఘం ప్రతినిధులు చెప్పారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న షిరిడీ సాయినాథుని మందిరం, విశాఖ–బీ కాలనీలోని షిరిడిసాయి మందిరం, బొందిలీపురం సాయి దర్బార్‌లో బాబాకు స్వర్ణకిరీట ధారణ, రొట్టెల పండుగ, అన్నప్రసాద వితరణ, తిరువీధి ఉత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. తరుణి కృష్ణా స్మారక ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనురాగ నిలయంలో గురుపూజోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మండ శ్రీనివాసరావు తెలిపారు.

ఇదేం తీరు..!

- అవసరం లేని చోట 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై విమర్శలు


లక్ష్మీనగర్‌లో ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్

అరసవల్లి: జిల్లా కేంద్రంలో విద్యుత్ డిమాండ్, వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలో ఇప్పటికీ అరసవల్లి వంటి పలు ప్రాంతాల్లో విద్యుత్ లోవోల్టేజి సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో అధిక సామర్థ్యంతో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తే చాలా వరకు విద్యుత్ సమస్యలు పరిష్కారమయ్యే అవకాశముంది. నిబంధనల ప్రకారం కనీసం 300 ఇళ్లున్న కాలనీల్లో 100 కేవీ సామర్థ్యంతో ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ శాఖ తరఫున పబ్లిక్ వినియోగానికి ఏర్పాటు చేయాల్సి ఉంది. అరసవల్లి ఆదిత్యనగర్ కాలనీలో వందలాది ఇళ్లకు విద్యుత్ అంతరాయాలు, లోవోల్టేజి సమస్యలు తరచుగా సంభవిస్తున్నాయని..ఇక్కడ అదనంగా 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలుమార్లు కాలనీవాసులు వినతిపత్రాలు సమర్పించారు. అయినా పట్టించుకోకుండా, అరసవల్లికి శివారు ప్రాంతంలో కేవలం 17 ఇళ్లు ఉన్న లక్ష్మీనగర్ లేఅవుట్‌లో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం విమర్శలకు దారితీసింది. స్థానికంగా ఉండే విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారే అంతా తానై వ్యవహరించి ఈ శివారు ప్రాంత కాలనీలో అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారని.. కనీసం ఎస్టిమేట్స్ లేకుండా దీన్ని ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖాధికారులు స్పందించి ఆదిత్యనగర్ కాలనీలో ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపనిషన్మందిరంలో ప్రవచనాలు


ప్రసంగిస్తున్న నారాయణమూర్తి

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని ఉపనిషన్మందిరంలో ఆదివారం శంకరాచార్యులు విరచిత వివేక చూడామణి గ్రంథంలోని పలు అంశాలపై ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా సనపల నారాయణమూర్తి మాట్లాడుతూ ఆనంద కోశం ఆత్మకు అతి సమీపంలో ఉండి అహంకారం, తమోగుణం వల్ల వ్యక్తమవుతుందని చెప్పారు. బ్రహ్మానంద పొందుట ముముక్షువుకు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మందిర సభ్యులు పతంజలి శాస్త్రి, ఆర్.నారాయణమూర్తి, ఎస్.నరసింహమూర్తి, బాబూరావు, ఎం.వెంకటరమణ, విశ్వేశ్వరరావు, మోహనరావు, ఈశ్వరరావు, భారతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కిరణ్ యువసేన సభ్యులు

రణస్థలం: ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయిలో లావేరు హైస్కూల్ ఆవరణలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కిరణ్ యువసేన సభ్యులు లంకలపల్లి గోపి, జక్కంపూడి బంగ్రారాజు, పిషిని చిన్నంనాయుడు తెలిపారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.25 వేలు, మూడో బహుమతిగా రూ.12,500 అందిస్తామని తెలిపారు. ఈ నెల 4వ తేదీలోపు ఆసక్తి గల జట్లు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 13న ఎమ్మెల్యే చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో కిరణ్, వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిరణ్ యువసేన ఎచ్చెర్ల, లావేరు, జి.సిగడాం, రణస్థలం సభ్యులు బాలి రమేష్, జీరు అయ్యప్ప రెడ్డి, నక్క సాయితేజ, ధర్మారాజు, బాలబోమ్మ శ్రీను, ఆదిత్య వర్మ, గొర్లె రవి, గోవిందసాయి, బూర గోవిందరెడ్డి, కొత్తకోట సూర్యరావు, బాలి శ్రీను, ఇనపకుర్తి సతీష్, డి. సురేష్, చీకటి యర్రయ్య, మాగుపల్లి రాముడు, నర్సింగరావు, దొండపాటి శివ, దుంప ఈశ్వరరావు రెడ్డి రమణ, బొంతు యల్లంనాయుడు, కిల్లారి మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిరణ్ పరామర్శ


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

రణస్థలం: జె.ఆర్.పురం పంచాయతీకి చెందిన కింతలి జగదీశ్వరరావు తండ్రి దామోదరరావు ఇటీవల మరణించారు. ఆ కుటుంబాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు టీకి బ్రహ్మాజీ, పిన్నింటి సత్యంనాయుడు, మంత్రి శ్రీను, నారాయణశెట్టి ప్రభాకర్, నెమలపూరి బాలరాజు, ప్రసాద్, ఉల్లాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటల పోటీలు


పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బీఎంఎస్ పట్నాయక్, నటుకుల మోహన్, ప్రసాద్, ఎల్.దీప్తి పాల్గొన్నారు.

మానసికంగా దృఢంగా ఉండాలి


మాట్లాడుతున్న కో ఆర్డినేటర్ నంబాళ్ల కల్పన

శ్రీకాకుళం కల్చరల్: శారీరకంగా ఫిట్‌గా ఉంటే సరిపోదని, మానసికంగా ఆధ్యాత్మికంగా దృఢంగా ఉండాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ కో ఆర్డినేటర్ నంబాళ్ల కల్పన అన్నారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం హ్యాపీనెస్ కోర్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువు జ్ఞానాన్ని, ప్రేమను అందిస్తారని చెప్పారు. అనంతరం నాగేశ్వరరావు, ఉమ భక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సీనియర్ టీచర్ డాక్టర్ కె.అమ్మన్నాయుడు, వలంటీర్లు గిరిజ, పద్మ, రవణ, పోలినాయుడు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం


లావేరు: గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన


శ్రీకాకుళం అర్బన్: బలగ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన


రణస్థలం: శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

లావేరు: పుస్తక పఠనంతో జ్ఞానం లభిస్తుందని లావేరు శాఖా గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. లావేరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. రామాయణం, మహాభారతంతో పాటు సుమారు 100 రకాల పుస్తకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి గ్రంథాలయంలో ప్రతి నెలా మొదటి ఆదివారం పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు ఎ.గడ్డెయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: బలగ గ్రంథాలయంలో ఆదివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం చదవడం–మాకిష్టం కార్యక్రమంలో భాగంగా న్యాయవాది ఎ.మన్మథరావు విచ్చేసి పిల్లలకు తెలుగు కథలు, పద్య పఠనంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేను, సహాయకురాలు కె.అనిత పాల్గొన్నారు.

రణస్థలం:పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెరుగుతుందని రణస్థలం శాఖా గ్రంథాలయాధికారి పి.వరలక్ష్మి తెలిపారు. గ్రంథాలయంలో ఆదివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దేవాలయానికి సేవ చేయడం అదృష్టం


మండవల్లి రవిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి దేవాలయంలో పాలక మండలి సభ్యునిగా దేవునికి, భక్తులకు సేవ చేసే అవకాశం కలగడం గొప్ప అదృష్టమని వాసవి క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని ఆవోపా కల్యాణ మండపంలో ఆదివారం డాన్టు డస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరసవల్లి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా రెండోసారి నియామకమైన మండవిల్లి రవిని పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి నియామకం ఆర్యవైశ్యులందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ పాలకమండలి సభ్యునిగా రెండోసారి అవకాశం కల్పించిన మంత్రి ధర్మాన ప్రసాదరావుకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. అరసవల్లికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పేర్ల మహేష్, క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ సభ్యులు మండవిల్లి మల్లికార్జునరావు, రీజనల్ చైర్‌పర్సన్ పసుమర్తి అప్పలరాజు, రీజనల్ సెక్రటరీ అనంతపల్లి నాగేశ్వరరావు, క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం అధ్యక్షుడు మామిడిపాక సుధాకర్, కార్యదర్శి వీఎస్ఎల్ నరసింహం, కోశాధికారి మండవిల్లి సుబ్బారావు, శ్రీకాకుళం పట్టణ ఆవోపా అధ్యక్షుడు బలభద్రుని సత్య, కార్యదర్శి పేర్ల రమేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటికే ధ్రువపత్రాలు


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటసాయి

జి.సిగడాం:

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఇంటికే ధ్రువపత్రాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి అన్నారు. ఆదివారం ఆనందపురంలో వలంటీర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే వాటిని పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. ఈ నెల 3న వాంద్రంగి, ఆనందపురం గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ హాజరవుతారని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, చిత్తిరి మోహన్ పాల్గొన్నారు.

ఖరీఫ్ పనుల్లో రైతులు నిమగ్నం


కేశవరాయునిపురంలో దుక్కి దున్నుతున్న రైతులు

లావేరు: రైతులు ఖరీఫ్ పనుల్లో నిమగ్నమయ్యారు.పొలాల్లో మొక్కజొన్న విత్తనాలు, వేరుశెనగ విత్తనాలు వేయడం, వరి సాగు కోసం నారు పోయడానికి దుక్కిదున్ని సిద్ధం చేయడం వంటి పనులు చేపడుతున్నారు. మరోవైపు ప్రభుత్వం రాయితీపై మొక్కజొన్న విత్తనాలను సరఫారా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధిక ధరలకు ప్రైవేటు వ్యాపారులు వద్ద విత్తనాలను కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే రాయితీపై సరఫరా చేయాలని కోరుతున్నారు.

వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన ఉండాలి

బూర్జ: వ్యవసాయ ఉత్పత్తులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పెద్దపేట ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు అన్నారు. ఢిల్లీలోని కర్త సంస్థకు చెందిన ఏడుగురు విద్యార్థులకు 45 రోజులు పాటు ఇచ్చిన వృత్తి నైపుణ్య శిక్షణ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ఆర్ట్స్ సంస్థకు వచ్చి ఎన్నో విషయాలు నేర్చుకోవడంతోపాటు క్షేత్ర సందర్శన చేస్తున్నారన్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి కూడా విద్యార్థులు వచ్చి వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన పెంచుకుంటున్నారన్నారు.

•108 కలశాలతో అభిషేకాలు





గురుపౌర్ణమి ఉత్సవాలలో భాగంగా నగరంలోని బొందిలీపురంలో సాయి దర్బార్‌లో మూలవిరాట్‌కు ఆదివారం 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. మహిళలు నాగావళి నది నుంచి పవిత్రజలాలను తీసుకురాగా, అర్చకులు సంతోష్ బ్రహ్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు జరిగాయి.

-శ్రీకాకుళం కల్చరల్

వైభవంగా శ్రీచక్ర సిరిజ్యోతి పూజలు


బలగ నాగావళి తీరాన ఉన్న బాలా త్రిపుర కాల భైరవాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీచక్ర సిరిజ్యోతి పూజలు ఆదివారం నిర్వహించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో అమ్మవారి ఎదురుగా శ్రీచక్రం చుట్టూ దీపాలు వెలిగించారు.

-శ్రీకాకుళం కల్చరల్